# మార్కెట్లోకి లేస్ నూతన ఉత్పాదనలు

హైదరాబాద్, మే 5 : భారత్‌లోనే గాకుండా ప్రపంచంలోనే నెంబర్‌వన్ పొటాటో చిప్స్ బ్రాండ్‌గా పేరుగాంచిన ఫ్రిటో-లే ఇండియా ఉత్పాదన లేస్ నోరూరించే మరిన్ని రుచులతో వినియోగదారుల ముంగిటకు రానుంది. మొత్తం 13 లక్షల ఐడియాలు రాగా అందులోనుంచి 4 ఎంపికయ్యాయి. నోరూరించే రుచుల గురించి ఐడియా ఇచ్చినందుకుగాను ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల బహుమతి ఇవ్వనున్నారు. మూడు నెలల పాటు సాగిన గివ్ అజ్ యువర్ డెలిషియస్ ఫ్లేవర్ (జీయూవైడీఎఫ్) క్యాంపెయిన్‌లో టీజీ మెక్సికానా, టాంగీ ట్విస్ట్, మస్తానా మ్యాంగో, హిప్ హాప్ హనీ, చిల్లీ ఫ్లేవర్లు విజేతలుగా నిలిచాయి.




అయితే ఈ నాలుగు ఫ్లేవర్లనూ దేశవ్యాప్తంగా రెండు నెలల పాటు విక్రయించనున్నారు. అత్యధిక సంఖ్యలో వినియోగదారుల ఓట్లు గెలుచుకున్న ఫ్లేవర్ మాత్రమే తదనంతరం మార్కెట్‌లోకి వస్తుంది. అంతేకాకుండా ఆ ఐడియా రూపకర్తకు 50 లక్షల రూపాయల గ్రాండ్ ప్రైజ్‌తో పాటు, ఫ్లేవర్ విక్రయాల ఆదాయంలో ఒక శాతం వాటా కూడా లభిస్తుంది.



కాగా, టీజీ మెక్సికానాను ఢిల్లీకి చెందిన కాపీరైటర్ మాన్సీజైన్ (టీవీసీ ఫ్రీలాన్సర్), ఉజ్జయినికి చెందిన డాక్టర్ శిప్రా సామంతా టాంగీ ట్విస్ట్ ఫ్లేవర్‌ను రూపొందించారు. అలాగే మస్తానా మ్యాంగో ఫ్లేవర్‌ను ముంబయికి చెందిన సాంకేతిక నిపుణుడు సాగర్ దేవ్రూఖ్కర్, కోల్‌కతాకు చెందిన బ్యాంకు ఉద్యోగి షోవిక్ ముఖర్జీ హిప్ హనీ అండ్ చిల్లీ ఫ్లేవర్‌ను రూపొందించారు.

ఈ సందర్భంగా ఫ్రిటో - లే ఇండియా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ రుచిరా జైట్లీ మాట్లాడుతూ తాము నిర్వహించిన గివ్ అజ్ యువర్ డెలీషియస్ ఫ్లేవర్ క్యాంపెయిన్‌కు అపూర్వ స్పందన లభించిందని తెలిపారు.

ఈ నూతన ఉత్పాదనల ఆవిష్కరణ సందర్భంగా పెప్సికో సంస్థ డైరెక్టర్ (ఆర్ అండ్ డి, ఫుడ్ అండ్ బీవరేజెస్) డాక్టర్ టీఎస్ఆర్ మురళి మాట్లాడుతూ 13 లక్షల ఎంట్రీల నుంచి నలుగురిని ఎంపిక చేయడం ఎంతో కష్టమని తెలిపారు. ఇక ఇప్పుడు ఈ నాలుగు రుచుల్లో నుంచి ఒకదాన్ని ఎంచుకోవాల్సింది ఇక వినియోగదారులేనని అన్నారు.